ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

ప్రాంతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ.19.02.2025 సమయం. 07.05 గంటలు

ముఖ్యాంశాలు

1. భారత్ కు శతాబ్దాలుగా ఖతార్ తో బలమైన చారిత్రక సంబంధాలన్నాయని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు.
2. అస్సాంలోని బ్రహ్మపుత్ర నదిపై **Inland Waterways Transport** టెర్మినల్ అందుబాటులోకి రావటాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు.
3. సైబర్ నేరాలనుంచి డిజిటల్ వసతుల్ని సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.
4. మహిళల ప్రీమియర్ లీగ్‌లో భాగంగా వడోదరలో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్ ను 5 వికెట్ల తేడాతో ఓడించింది.

---------------------

**MORN. PREZ-QATAR AMIR**

శతాబ్దాలుగా భారత్, ఖతార్ తో బలమైన చారిత్రక సంబంధాలను కలిగి ఉందని రాష్ట్రపతి ద్రౌపది ముర్ము అన్నారు. భారత్ కు పశ్చిమాసియాతో గల సాంస్కృతిక, వ్యాపార సంబంధాల్లో ఖతార్ ఒక అంతర్ భాగమని రాష్ట్రపతి అన్నారు. నిన్న సాయంత్రం ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్ థాని

కి రాష్ట్రపతి భవన్ వద్ద ఆహ్వానం పలికారు. వివిధ రంగాల్లో భారత- ఖతార్ దేశాల మధ్య కొనసాగుతున్న సహాయ సహకారాలు రెండు దేశాల మధ్య గల బలీయ సంబంధాలకు సాక్ష్యంగా నిలుస్తోందని అన్నారు. వాణిజ్యం, పెట్టుబడులు, ఆహార భద్రత,ఆరోగ్యం, సంస్కృతి, ఇందన రంగాల్లో ఇరుదేశాలు నమ్మకమైన భాగస్వాములుగా కొనసాగుతున్నాయని రాష్ట్రపతి అన్నారు. ఆవిష్కరణలు, సాంకేతికత, అంకుర పరిశ్రమల రంగాల్లో భారత్, ఖతార్ దేశాలు సహకారాలను మరింత విస్తరించుకోవాలని ఆకాంక్షించారు. ఇరు దేశాల ప్రజల కొరకే కాక ప్రపంచంలోని ప్రజలందరి కొరకు శాంతి, ప్రగతి, సమృద్ధి కొరకు రెండు దేశాలు పని చేస్తున్నాయని అన్నారు. ఇరుదేశాలు సన్నిహితంగా పనిచేయడానికి రెండు దేశాల మధ్య గల సంబంధాలను వ్యూహాత్మక భాగస్వామ్యం స్థాయికి తీసుకు వెళ్లాల్సిన అవసరం ఉందని ఇరువురు నాయకులు అంగీకరించారు. ఖతార్ అమీర్ గౌరవార్థం రాష్ట్రపతి ద్రౌపది ముర్ము విందును ఇచ్చారు.

**NSD**

-------------------

**PM –PIYUSH –QATAR**

అంతకుముందు ప్రధానమంత్రి నరేంద్ర మోదీతో ఖతార్ అమీర్ షేక్ తమీమ్ బిన్ హమాద్ అల్-థాని న్యూఢిల్లీలో సమావేశమై చర్చలు జరిపారు. భారత్, ఖతార్ దేశాలు ద్వైపాక్షిక సంబంధాలు వ్యూహాత్మక భాగస్వామ్యాన్ని పెంచుకోవాలని నిర్ణయించారు.

కాగా కేంద్ర వాణీజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ ఖతార్ వాణిజ్య శాఖ మంత్రి షేక్ ఫైజల్ బిన్ థానీ బీన్ ఫైజల్ ఆల్ థానీలు మరో అవగాహన

ఒప్పందంప సంతకాలు చేశారు.

అనంతరం భారత్-ఖతార్ బిజినెస్ ఫోరమ్‌లో వాణీజ్య పరిశ్రమల శాఖ మంత్రి పీయూష్ గోయల్ మాట్లాడుతూ... భారత్-ఖతార్ భవిష్యత్ భాగస్వామ్యం స్థిరత్వం, సాంకేతికత, వ్యవస్థాపకత, ఇంధనం అనే వాటిపై ఆధారపడి ఉంటుందని స్పష్టం చేశారు. ఇంధనం వాణిజ్యం నుండి కృత్రిమ మేధస్సు, ఇంటర్నెట్ ఆఫ్ థింగ్స్, క్వాంటం కంప్యూటింగ్, సెమీకండక్టర్స్ వంటి రంగాలకు విస్తరించడం వంటి పరిణామాలు వాణిజ్యంలో పరివర్తనాత్మక మార్పును సూచిస్తుందని మంత్రి అన్నారు.

**-------- బైట్ - పియూష్ గోయల్ -------**

**NSD**

-------------------

**PM-IWT ASSAM**

అస్సాంలోని బ్రహ్మపుత్ర నదిపై ఇన్ ల్యాండ్ వాటర్ వేస్ ట్రాన్స్ పోర్ట్ టెర్మినల్ అందుబాటులోకి రావటాన్ని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అభినందించారు. ఈ మేరకు ప్రధానమంత్రి సోషల్ మీడియాలో పోస్ట్ లో స్పందిస్తూ అంతర్ భూభాగ జల మార్గాల ద్వారా  మౌలిక వసతులు మెరుగై ఈ ప్రాంతం సుభిక్షమవుతుందని పేర్కొన్నారు. ఈ ప్రారంభోత్సవ కార్యక్రమంలో ఓడరేవులు, నౌకాయానం జల మార్గాల శాఖ మంత్రి శర్బానంద సోనోవాల్, భూటాన్ ఆర్థిక మంత్రి లింపో నంగ్యాల్ డోర్జి  పాల్గొన్నారు. ఈ టర్మినల్ భూటాన్ బంగ్లాదేశ్ లకు అంతర్జాతీయ ఓడరేవుగా పనిచేస్తుంది .ఇది భూటాన్ లోని గెలుఫు కు 91 కిలోమీటర్ల దూరంలోనూ బంగ్లాదేశ్ సరిహద్దుకు 108 కిలోమీటర్ల దూరంలోనూ, గౌహతికి 147 కిలోమీటర్ల

దూరంలో నెలకొని ఉంది. ఈశాన్య రాష్ట్రాల్లో వస్తు రవాణాకు ఇది ఎంతగానో దోహదపడుతుంది.

**NSD**

-------------------

**PARIKSHA PE CHARCHA**

పరీక్ష పే చర్చ ఎనిమిదవ ఎపిసోడ్ కు డిజిటల్ వేదికకు అనూహ్యమైన స్పందన లభించింది. ఈ కార్యక్రమము 2018లో ఆరంభించిన నాటి నుంచి ఇంత పెద్ద ఎత్తున స్పందన రావడం ఇదే తొలిసారి. ఇప్పటికే ఈ కార్యక్రమాన్ని 30 కోట్లకు పైగా మంది  వీక్షించినట్లుగా తెలుస్తోంది. కేవలం ఒక ఇన్ స్టాగ్రామ్ లోనే ఒక కోటి 50 లక్షల మందికి పైగా  వీక్షించారు. ఎక్స్  ప్లాట్ పామ్  పై మూడు లక్షల పైగా పోస్టులు కూడా వచ్చాయి. ఎంపిక చేసిన కొద్ది మంది విద్యార్థులతో ఈ కార్యక్రమం జరిగినప్పటికీ ఈ కార్యక్రమం పై సర్వత్ర ఆసక్తి నెలకొన్నట్లుగా కనిపిస్తుంది. దేశవ్యాప్తంగా ఎంపిక చేసిన 35 మంది విద్యార్థులతో సుందర్ నర్సరీలో ప్రధానమంత్రి నరేంద్ర మోడీ ఫిబ్రవరి 10వ తేదీన పరీక్ష పే చర్చ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఇందులో పరీక్షలకు సన్నద్ధం కావడం,  ఒత్తిడిని తట్టుకోవడం, నాయకత్వ లక్షణాలను అలవర్చుకోవడం లాంటి విషయాలపై చర్చ జరిగింది. ఆ తర్వాత జరిగిన ఏడు ఎపిసోడ్ లలో నటి దీపికా పదుకొనే ,బాక్సర్ మేరీ కోమ్, ఆధ్యాత్మిక గురువు సద్గురు వంటి ప్రముఖులు విద్యార్థులతో వివిధ అంశాలపై సంభాషించారు.

**NSD**

-------------------

**PM-SUNAK**

బ్రిటన్ మాజీ ప్రధానమంత్రి రిషి  రిషి సునాక్ తన సతీమణితో కలిసి ప్రధానమంత్రి నరేంద్ర మోదీని న్యూఢిల్లీలో కలిశారు. ఈ మేరకు ప్రధానమంత్రి నరేంద్ర మోదీ సోషల్ మీడియాలో ఒక పోస్ట్ చేస్తూ ఇద్దరి మధ్య పలు అంశాలపై ఆసక్తికరమైన సంభాషణలు జరిగాయని పేర్కొన్నారు. సునాక్ భారత్ కు గొప్ప స్నేహితుడని ప్రధానమంత్రి  కొనియాడారు. భారత్, ఇంగ్లాండ్ దేశాల మధ్య సంబంధాల బలోపేతానికి రుషి సునాక్ కృషి చేస్తున్నారని అన్నారు.

**NSD**

-------------------

**REV. MP -  NAKSHA PROGRAM**

ప్రతి ఒక్కరి ప్రయోజనాల కొరకు కేంద్ర ప్రభుత్వం పనిచేస్తుండడం వల్లే ప్రజల జీవితాల్లో అనూహ్యమైన మార్పులు వచ్చాయని కేంద్ర వ్యవసాయ, రైతు సంక్షేమ శాఖ మంత్రి శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు. నిన్న మధ్యప్రదేశ్లోని  రైసెన్ లో-నేషనల్ జియోస్ఫే షియల్ నాలెడ్జ్ బేస్డ్ ల్యాండ్ సర్వే -నక్ష పైలట్ కార్యక్రమ ప్రారంభోత్సవం  సందర్భంగా మంత్రి మాట్లాడుతూ... రైతులు తాము పండించిన పంటను మరో చోట అమ్మకం చేసుకోవలసి వస్తే దానికి అయ్యే రవాణా ఖర్చును ప్రభుత్వమే భరిస్తుందని శివరాజ్ సింగ్ చౌహాన్ అన్నారు.

----------**బైట్ శివరాజ్ సింగ్ చౌహాన్**-------------

ఈ కార్యక్రమంలో మధ్యప్రదేశ్ ముఖ్యమంత్రి డాక్టర్ మోహన్ యాదవ్

మాట్లాడుతూ... ప్రయోగ ప్రాతిపదికన చేపడుతున్న ఈ నక్ష కార్యక్రమం ద్వారా భూ రికార్డులు సవరిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామీణ అభివృద్ధి, కమ్యూనికేషన్ శాఖ సహాయ మంత్రి డాక్టర్ చంద్రశేఖర్ పెమ్మసాని, మధ్యప్రదేశ్ మంత్రులు ఎంపీలు, ప్రభుత్వ అధికారులు పాల్గొన్నారు.

**NSD**

-------------------

**REV. BJP - LEGISLATIVE PARTY MEETING**

ఢిల్లీ బిజెపి శాసనసభా పక్ష సమావేశం ఈరోజు న్యూఢిల్లీలో జరుగుతుంది. కొత్తగా ఎన్నికైన బిజెపి ఎమ్మెల్యేలందరూ ఈ సమావేశంలో పాల్గొంటారు. ఢిల్లీ తదుపరి ముఖ్యమంత్రి పేరును ఖరారు చేసే అవకాశం ఉంది. రేపు దేశ రాజధాని ప్రాంతంలోని రాంలీలా మైదానంలో ప్రమాణ స్వీకారం నిర్వహించే అవకాశం ఉంది. ఇటీవల జరిగిన ఢిల్లీ శాసనసభ ఎన్నికల్లో మొత్తం 70 స్థానాలకు గాను బిజెపి 48 స్థానాలను కైవసం చేసుకుంది.

**NSD**

-------------------

**SHIELD**

ఆర్థిక వ్యవస్థకు, ప్రజలకు సైబర్ క్రైమ్ కీలకమైన ముప్పుగా మారిందని, రాష్ట్రంలో సైబర్ సెక్యూరిటీ మిషన్‌కు ప్రభుత్వం అత్యధిక ప్రాధాన్యత ఇస్తుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. పెరుగుతున్న సైబర్ నేరాలకు వ్యతిరేకంగా డిజిటల్ ల్యాండ్ స్కేప్‌ను సురక్షితంగా ఉంచుకోవాల్సిన అవసరం ఉందని పునరుద్ఘాటించారు.

హైదరాబాద్‌లోని హెచ్ఐసీసీలో నిన్న జరిగిన సైబర్ సెక్యూరిటీ కాన్‌క్లేవ్‌లోని మొదటి షీల్డ్ 2025లో ప్రసంగిస్తూ... రాష్ట్రం సైబర్-సెక్యూర్ బిజినెస్ హబ్‌గా మారాలనే విజన్‌ను రేవంత్ రెడ్డి వివరించారు. డిజిటల్ నేరాలను ఎదుర్కోవడానికి పోలీసులు, విద్యాసంస్థలు, పరిశ్రమల మధ్య సరైన సహకారం ఉండాలని అన్నారు.

**---------బైట్ ... రేవంత్ రెడ్డి----------**

**MSL**

----------------

**YOUTH CONFERENCE**

నేషనల్ బయోడైవర్సిటీ యూత్ కాన్ఫరెన్స్ ఈనెల 20 నుంచి మూడు రోజుల పాటు హైదరాబాద్‌లో నిర్వహిస్తారు. జీవవైవిధ్య పరిరక్షణలో యువత భాగస్వాములు కావడానికి తెలంగాణ బయోడైవర్సిటీ బోర్డు ఈ సదస్సును నిర్వహిస్తోందని బోర్డ్ కార్యదర్శి కాళీచరణ్ ఎస్. ఖర్తాడే ఈరోజు హైదరాబాద్‌లో మీడియాకు తెలియజేశారు. దేశ వ్యాప్తంగా వివిధ రంగాలకు చెందిన 80 మందికి పైగా యువత, ఈ జీవవైవిధ్య కార్యకలాపాలతో సంబంధమున్న ప్రముఖులతో పాటు పాల్గొంటారు.

**-------- బైట్----------**

**MSL**

--------------------

**CRICKET-WPL**

మహిళల ప్రీమియర్ లీగ్‌లో భాగంగా నిన్న రాత్రి వడోదరలోని కోటంబి స్టేడియంలో జరిగిన మ్యాచ్ లో ముంబై ఇండియన్స్, గుజరాత్ జెయింట్స్ ను 5 వికెట్ల తేడాతో ఓడించింది. తొలుత బ్యాటింగ్ చేసిన గుజరాత్ జెయింట్స్ 20 ఓవర్లలో 10 వికెట్లు కోల్పోయి 120 పరుగులు చేసింది. ముంబై ఇండియన్స్ కేవలం 16.1 ఓవర్లలోనే లక్ష్యాన్ని ఛేదించింది. కాగా ఈ రోజు, యుపి వారియర్స్, ఢిల్లీ క్యాపిటల్స్ తో ఇదే స్టేడియంలో తలపడనుంది. ఈ మ్యాచ్ రాత్రి ఏడున్నర గంటలకు ప్రారంభం కానుంది.

**NSD**

-------------------

**GAURAV EP-I**
**18.02.2025**
**PARIKSHA PE CHARCHA**

The eighth edition of Pariksha Pe Charcha has notched up huge digital engagement, marking a milestone in the programme's journey since 2018. According to official sources, the programme garnered over 30 crore views and 1.5 crore engagements on Instagram alone, while generating over 3 lakh posts on social media platform X. The sources noted that there was a lot of curiosity as the annual event transformed itself from a big townhall into a more candid and conversational setting involving much fewer students, and asserted that the change has been a transformational success.

The Pariksha Pe Charcha this year debuted on February 10 with Prime Minister Narendra Modi interacting with 35 students drawn from across the country at Sundar Nursery on various facets of exams like preparation,

handling pressure, and even leadership lessons. It was followed by seven episodes in which actor Deepika Padukone, boxer MC Mary Kom, and spiritual leader Sadhguru spoke to students on a host of issues.

**<><>PALLAVI/2004 HRS**

**MK MP-I 19.02.2025**

**MORN. PREZ-QATAR AMIR**

President Droupadi Murmu has said that India's relations with Qatar are steeped in history, spanning centuries, and that Qatar has been an integral part of West Asia's commercial and cultural linkages with India. Welcoming the Amir of Qatar, Sheikh Tamim Bin Hamad Al Thani, at Rashtrapati Bhavan last evening, the President emphasized that the multi-faceted engagement and cooperation between the two countries are marked by a deep sense of comfort and time-tested goodwill. She highlighted that the two countries are reliable partners in trade, investment, food security, health, culture, and energy.

The President also suggested that India and Qatar should leverage their respective strengths to broaden cooperation in innovation, technology, and start-ups. She emphasized the importance of both nations working together for peace, progress, and prosperity, not only for the people of India and Qatar, but for all people of the world.Both leaders agreed that elevating the India-Qatar relationship to the level of a 'strategic partnership' will create a roadmap for even closer engagement.President Droupadi Murmu also hosted a banquet in honour of the visiting leader.

**<><>ANUPAM/cb/0507HRS**

**MK MP-I 19.02.2025**

**PM-IWT ASSAM**

Prime Minister Narendra Modi has lauded the inauguration of the Inland Waterways Transport, IWT Terminal on the Brahmaputra, National Waterway-2 at Jogighopa in Assam. In a social media post, he described it as a significant step toward improving infrastructure and promoting inland waterways for the progress and prosperity of the region. Union Minister of Ports, Shipping, and Waterways Sarbananda Sonowal, along with Bhutan's

Minister of Finance Lyonpo Namgyal Dorji, inaugurated the IWT Terminal at Jogighopa. The state-of-the-art terminal, connected to the Multi-Modal Logistics Park and strategically located in Jogighopa, will serve as an international port of call for Bhutan and Bangladesh. The terminal is located at a distance of 91 km from Gelephu in Bhutan, 108 km from Bangladesh border and 147 km from Guwahati. It is also expected to enhance logistics and cargo movement in Assam and the North East.

**ANUPAM MISHRA/cb/0459HRS**

**PM-SUNAK**

Former United Kingdom Prime Minister Rishi Sunak, along with his family, met Prime Minister Narendra Modi in New Delhi yesterday. In a social media post, Mr. Modi shared that they had a wonderful conversation on many topics. He also stated that Mr. Sunak is a great friend of India and is passionate about further strengthening India-UK ties.**<>< 0447 HRS**

**MK MP-II 19/02/2025**

**CRICKET-WPL**

In the Women's Premier League, Mumbai Indians defeated Gujarat Giants by five wickets at the Kotambi Stadium in Vadodara last night.

Batting first, Gujarat Giants posted 120 runs, losing all 10 wickets in 20 overs. In reply, Mumbai Indians chased down the target in just 16.1 overs with Nat Sciver-Brunt's impressive 57 runs off 39 balls.

Today, UP Warriorz will take on Delhi Capitals at the Kotambi Stadium in Vadodara this evening. The highly anticipated match is set to begin at 7:30 PM..

**<><>NEELAM/CB/NET/0525 HRS**

**GAURAV :: KAVITA EP-I**
**18.02.2025**

**REV. MP - NAKSHA PROGRAM**

Union Agriculture and Farmers Welfare Minister Shivraj Singh Chauhan said that the Center is working in the interest of every section, due to which there has been a big change in the lives of citizens. Mr. Chauhan was addressing the gathering at the launch of a pilot program called the National Geospatial Knowledge-based Land Survey-Naksha in

Raisen, Madhya Pradesh, today. **He said that the government has decided that a farmer who wants to sell his produce elsewhere will have the cost of his transportation bear by the government.**

**(byte: Shivraj Singh Chauhan)**

Madhya Pradesh Chief Minister Dr. Mohan Yadav said that land records will be corrected in the Naksha pilot program. He emphasized that no stone will be left unturned in development. During the event, the Watershed Yatra was also flagged off. The aim of the Naksha program is to provide citizens with simple and secure access to their land records through modern technology and digital means. This initiative will reduce land disputes and increase citizens' confidence. Union Minister of State for Rural Development and Communications Dr. Chandrashekhar Pemmasani and ministers from the MP state government were also present at the event.

**<>SANJEEV SHARMA/BHOPAL /MAIL/1959 HRS**

**MK MP-II 19.02.2025**

**MORN ICC-CHAMPIONS TROPHY**

The ninth edition of the ICC Champions Trophy kicks off this afternoon, with defending champions Pakistan taking on New Zealand in their opening match in Karachi. The match is scheduled to begin at 2:30 PM Indian Time.

Rohit Sharma led Indian team will begin their campaign against Bangladesh at the Dubai International Stadium tomorrow.

The tournament, featuring the eight top-ranked One Day International teams, will be held across Pakistan and the UAE. The final will be played on 9th of next month.

Group A have New Zealanda, India, Bangladesh, and hosts Pakistan.

Group B consists of Afghanistan, Australia, England, and South Africa.

Pakistan lifted the last edition of the cricket Trophy in 2017, beating India in the final.

**<><><>CB/BAIG/IANS/0430HRS**

**SHIELD**:

Chief Minister Revanth Reddy today said cybercrime poses a significant threat to the economy and citizens and added the government will give critical priority to cyber security mission in the State. He stressed the need to secure the digital landscape against rising cyber threats. Addressing the first SHIELD 2025, a Cyber Security Conclave at HICC in Hyderabad, he outlined the State's vision to become a cyber-secure business hub and said collaboration between police, academia, and industry to combat digital threats will be effectively strengthened.

**(Soundbyte-CM**)

**YOUTH CONFERENCE:**

The National Biodiversity Youth Conference will be held in Hyderabad from 20th for three days. Telangana Biodiversity Board is organising this conference to create a platform for youth partners in biodiversity conservation. Board Secretary Kalicharan S. Khartade informed media in Hyderabad today that over 80 youth drawn from different sectors across the country will be taking part along with eminent people associated with conservation activities.

(**Sound Byte**)

**Piyush Goyal**

Another MoU aimed at avoiding double taxation and preventing fiscal evasion concerning taxes on income was also signed between the two countries. Earlier in the day, both nations also signed two other MoUs to enhance business and investment collaboration in the presence of Union Commerce and Industry Minister Piyush Goyal and his Qatari counterpart, Sheikh Faisal bin Thani bin Faisal Al Thani. Addressing the India-Qatar Business Forum, Mr. Goyal highlighted that the India-Qatar future partnership will rest on the pillars of sustainability, technology, entrepreneurship, and energy. The Minister added that the nature of trade and business is witnessing transformative changes, evolving from energy trade to emerging technologies like artificial intelligence, the Internet of Things (IoT), quantum computing, and semiconductors.

**S/B - Piyush Goyal**